
ప్రజాశక్తి
మంగళవారం 3 సెప్టెంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు: వర్షాల నేపథ్యంలో జిల్లాలో బలహీనంగా ఉన్న చెరువులు, కాలువ కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేసి, భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యుటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఎటువంటి ఆధారాలు లేని ఎస్సీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధారకార్డుల మంజూరు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, మొదలైన అంశాలపై సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. డి ఆర్ ఓ లవన్న, జడ్పి సిఇవో కన్నమనా యుడు, డ్వామా పిడి శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ ఇ కృష్ణమోహన్, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్ పిడి దయాకర్, ఐటిడిఎ పివో పరిమళ ఉన్నారు.


సమీక్షిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

రాష్ట్ర ప్రభుత్వం బదిలీల ప్రక్రియను ఈనెల 15 వరకు పొడిగించారు. ఇప్పటి వరకు అధికారపార్టీ నేతలు, ఎంఎల్ఎల సిఫార్సుల కోసం పడిగాపులు గాచిన ఉద్యోగస్తులు మరో 13 రోజులు ప్రదక్షిణలు చేయాల్సిందే. నియోజకవర్గాల స్థాయిలో ఎంఎల్ఎలు, జిల్లా స్థాయిలో మంత్రులు, అందరూ ఎంఎల్ఎల సిఫార్సులుంటేనే బదిలీ చేస్తున్నారు. దీంతో జిల్లాలోని అందరూ మంత్రులు, ఎంఎల్ఎల ఇళ్ల వద్ద ఉద్యోగస్తులు ఉదయం నుంచి రాత్రి వరకు పడిగాపులు గాస్తున్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. ఒక్కో ఉద్యోగస్తునికి ఇద్దరు, ముగ్గురు సిఫార్సులు చేస్తున్నారు. అధికారులు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోతున్నారు. బదిలీల్లో అధికారుల ప్రమేయం ఏమీ ఉండడం లేదు. కేవలం కన్నా భిన్నంగా బదిలీల ప్రక్రియ సాగుతోంది. తమకు అనుకూలమైన వ్యక్తులనే నియమించుకుంటున్నారు.

మనవాడేనా..ఐతే ఒకే..!

- ◆15 వరకు బదిలీల ప్రక్రియ
- ◆అధికారులు ఉత్సవ విగ్రహాలు
- ◆నేతల మధ్య సయోధ్య సమస్య



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల బదిలీల విషయంలో టిడిపి, జనసేన, బిజెపిల మధ్య సమన్వయ లోపం తలెత్తుతోంది. నెల రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీసు, రెవెన్యూతోపాటు అన్ని శాఖల్లో బదిలీలు జరిగాయి. ఇటీవల గ్రామ సచివాలయాల్లోనూ బదిలీల ప్రక్రియ ప్రారంభించారు. గత ప్రభుత్వ కాలంలో అడపా, దడపా సిఫార్సులకు అధికారులు పనిచేసే వారు. ఒకప్పుడు కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాల్లో కొంత మేర సిఫార్సులు అధికారులు, ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యత వచ్చేది. ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వంలో పూర్తిగా సిఫార్సులపైనా అధికారులు, సిబ్బంది బదిలీలు సాగుతున్నాయి. పోలీసు శాఖలకు సంబంధించి ఎస్ఐ, సిఐల వరకు ఆయా నియోజకవర్గాల నుంచి ఎంఎల్ఎల సిఫార్సులు చేసిన వారికి మాత్రమే పోస్టింగ్‌లు ఇచ్చారు. డిఎస్‌పిలు ఆపైన అధికారుల బదిలీ విషయంలో మంత్రులు, అందరూ ఎంఎల్ఎలు ఉమ్మడిగా నిర్ణయం తీసుకున్నాకే బదిలీలు సాగాయి. ఈ ప్రక్రియలో పోలీసు అధికారులు ఎంఎల్ఎల ఇళ్ల వద్ద పడిగాపులు గాశారు. చోటా పేటా నాయకులను తీసుకొని అయ్యా మీరు చెప్పినట్లు అంతా నాకు ఆ స్టేషన్, ఆ సర్కిల్ ఇవ్వండని ప్రాధేయపడ్డారు. జిల్లా ఉన్నతాధికారుల బదిలీల విషయంలో ఇంకా కొలిక్కిరాలేదు. ఇప్పటికే టిడిపి నేతలు, మంత్రులు, ఎంఎల్ఎల జాబితా తయారు చేశారు. నెల రోజులు గడుస్తున్నా ఇంకా బదిలీలు సాగలేదు. కొందరు సిఫార్సులు చేయిస్తూ కాలం గడుపుతున్నారు. ఈ రోజు, రేపూ అంటూ జిల్లా అధికారుల బదిలీలు సాగుతున్నాయి. సచివాలయ సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో దాదాపు 20 రోజులు ఎంఎల్ఎల ఇళ్లు కిటకిటలాడాయి. గ్రామ, మండల స్థాయి నేతలను తీసుకొని నేరుగా ఎంఎల్ఏ కార్యాలయాల వద్దకు వచ్చారు. ఒక్కో గ్రామం నుంచి ఇద్దరు, ముగ్గురు సిఫార్సులు చేయడంతో ఎంఎల్ఎలు ఇబ్బందులు పడ్డారు. చివరిగా " మనవాడేనా ...ఐతే ఒకే " అంటూ సిఫార్సుల లేఖలు ఇచ్చారు. ఇవన్నీ జిల్లా స్థాయి అధికారులకు చేరాయి. కొందరు ఎంఎల్ఎలు ఒకరికి, ఇద్దరికి లేఖలు ఇవ్వడంతో అధికారులు నానా హైరానా పడుతున్నారు. ఒక వేళ తమ లేఖ ఇచ్చిన వారికి కాకుండా మరొకరి పోస్టింగ్ ఇస్తే వెంటనే రద్దు చేస్తున్నారు. ఆ అధికారి ఆ పార్టీ అంటూ పెండింగ్ పెడుతున్నారు. గత నెల 30వతేదీకి ఉద్యోగుల బదిలీ ప్రక్రియ ముగుస్తుందని అందరూ భావించారు. ప్రభుత్వం ఈనెల 15 వరకు బదిలీలు పొడిగించడంతో అధికారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారపార్టీ ఎంఎల్ఎలకు బదిలీలు అవస్థలు తెచ్చిపెడుతున్నాయి. కొందరు చోటా నేతలు బదిలీల విషయంలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్న దడంతో అవి ఎంఎల్ఎలకు చుట్టుకుంటున్నాయి. జిల్లా అధికారులు బదిలీల విషయంలో కేవలం ఉత్సవ విగ్రహాలుగా కనిపిస్తున్నారు. అధికారపార్టీ నేతలు, ఎంఎ ల్ఎలకు ఎదురు మాట్లాడలేక మౌనంగా ఉంటున్నారు. ఈ ప్రక్రియ మరో 13 రోజులు కొనసాగుతుండడంతో ఉద్యోగులు మళ్లీ సిఫార్సుల కోసం ఎగబడుతున్నారు.

ఎపిటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు

జిపిఎస్, సిపిఎస్, యుపిఎస్ విధానాలకు వ్యతిరేకంగా ఎపిటిఎఫ్ నిరసన చేపట్టింది. కందు కూరు తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎపిటిఎఫ్ కందుకూరు జోన్ కన్వీనర్ ఎస్‌డి.మునీర్ బాషా,జె శ్రీనివాసులు ,వెంకటేశ్వర్లు.. తలారి సుబ్బారావు ఉన్నారు.

క్షతగాత్రుడు మృతి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ముచ్చు సుబ్బారావు (23) గుంటూరు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 27వ తేదీన సుబ్బారావు వలేటివారిపాలెంలోని కిరాణా స్టోర్ లో పని ముగించుకొని రాత్రి పది గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తున్న వేళ ..ఒడ్డా జాతీయ రహదారిపై అదుపుతప్పి తగిలి తీవ్రగాయాలపాలైన విషయం విదితమే. ఒక్కగా నొక్క కొడుకు మృతిచెందడంతో సుబ్బారావు తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

ఇస్కపాలెంలో చోరీ..!

ప్రజాశక్తి -తోటపల్లి గూడూరు

మండలంలోని ఇస్కపాలెం గ్రామంలో పట్టపగలు చోరీ జరిగింది..ఇస్కపాలెం గ్రామానికి చెందిన కొరి వి సుధాకర్ ఇంట్లో పట్టపగలు దొంగతనం జరిగింది. గు ర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో బీరువ కింద పెట్టిన తాళా లు తీసుకొని బీరువా లాకర్లో పెట్టి దాచి పెట్టిన ఐదు స వర్ల బంగారం సరుడు, రెండు బంగారు ఉంగరాలు దొంగి లించారు. వీటి విలువ సుమారు మూడు లక్షలు రూపా యలకు పైగా ఉంటుందని బాధితుడు పోలీసులకు ఇ చ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఉదయం బాధితుడు సుధా కర్ పక్క దుకాణానికి వచ్చి వెళ్ళేలోగా చోరీ జ రగడం గమనార్హం. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

కలెక్టర్‌కు ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ వినతి


కలెక్టర్‌తో చర్చిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎంఎస్‌పి రేటుకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకార్యక్రమానికి ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 75 వేల ఎకరాలకు పైగా వరి పంట సాగుబడి చేశారన్నారు. 2024 ఖరీఫ్‌కు ప్రభుత్వం సాధారణ రకం ధాన్యం కొనుగోలు ధర రూ.18555లుగా ఏ గ్రేడు ధాన్యం రూ.18825లుగా నిర్ణయించిందన్నారు. ధాన్యం కొతలు ప్రారంభించే నాటికి మార్కెట్‌లో మిల్లర్లు పుట్టి ధాన్యం రూ.23 వేల వరకు కొనుగోలు చేశారన్నారు. నేడు ఆ ధర తగ్గించి పుట్టి రూ.18 వేలుకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. మరో రెండు రోజులు వర్షాలు పడితే మరింత ధర తగ్గించే అవకాశం ఉన్నదున అధికారులు రైతుల సమస్యపట్ల స్పందించి మద్దతు ధరకు కొనుగోలు చేయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల సమస్యపై స్పందించిన అధికారులు మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్,గండవరం శ్రీనివాసులు, వెంకటాచలం మండలం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పేట వెంకట్, దగదర్తి ఏరియా రైతు సంఘం నాయకులు, జిల్లా సహాయ కార్యదర్శి గోపసాని రమేషు, సహాయ కార్యదర్శులు ఓడూరు వెంకట క్రిష్ణయ్య ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

భారతదేశంలోని గుర్తింపు పొందిన కళాశాలల్లో ఏదైనా స్ట్రీమ్‌లో ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఆర్‌బిఐ దేశవ్యాప్తంగా ఆర్‌బిఐ90 క్విజ్ పోటీని నిర్వహిస్తోందని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో క్విజ్ పోటీల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విజ్ పోటీ యొక్క లక్ష్యం ఆర్థిక వ్యవస్థ దానిలో ఆర్‌బిఐ పాత్ర గురించి సాధారణ అవగాహన పెంచడం, యువతలో బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తనను ప్రోత్సహించడం క్విజ్ పోటీల లక్ష్య మన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా పరిషత్ సీ.ఇ. ఓ కన్నమ నాయుడు, ఎల్.డి.ఎం ప్రదీప్ కుమార్ ఉన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సూక్ష్మస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కారా వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న ,జిల్లా పరిషత్ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఉన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి

ఎస్‌పి కార్యాలయంలో.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన బాధితులు పోలీసు అధికారులకు అందజేసిన ప్రతి ఫిర్యాదుపై విచారణ నిర్వహించి చట్టపరంగా న్యాయం చేస్తామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ హామీ ఇచ్చారు. సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 155 ఫిర్యాదులు స్వీకరించారు.

నెల్లూరు సిటీ : వాహన ప్రమాదాలకు కారణమవుతున్న సంచార పశు వులు రోడ్లపైకి రానివ్వకుండా కట్టడి చేయాలని నగర పాలక సంస్థ కమి షనర్ సూర్యతేజ అధి కారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద ఉన్నారు.

ఇసుక కొరత సమస్యను పరిష్కరించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం



ర్యాలీలో నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఇసుక కొరత వల్ల అనేకమంది భవన నిర్మాణ రంగం కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని, తక్షణమే ఆ సమస్యకు పరిష్కారం చూపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, అధ్యక్షులు ఎస్.కె చాంద్ బాషాలు డిమాండ్ చేశాఉ. సోమవారం తోటపల్లిగూ డూరు మండలం నరుకూరు సెంటర్లో ఇసుక కొరత సమ స్యను పరిష్కరించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మి కులు ర్యాలీ, ధర్నా చేపట్టారు. భవన నిర్మాణ కార్మిక సం ఘం టిపి గూడూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అ న్నం పుట్టయ్య మారుబోయిన వెంకట శేషయ్యల అధ్యక్షతన జరిగిన అల్లాడి గోపాల్, చాంద్ బాషా పాల్గొని మాట్లాడారు. వారు మా ట్లాడుతూ ఇసుక అందని కారణంగా జిల్లాలో దాదాపు4 లక్షల మందికిపైగా భవన నిర్మాణ రంగం కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయన్నారు. నిర్మాణరంగం మీద ఆధారపడి సిమెంట్ గోడౌన్లు, పెయింటింగ్ షాపులు, ఐరన్ షాపులలో యజమానులకు, కార్మికులకు పని లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.. సిఐటియు మండల కార్యద ర్శి మారుబోయిన రాజా, గౌరవ అధ్యక్షులు వేగూరు వెం కయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీ వించే కార్మికులు రోడ్డున పడ్డారని తెలిపారు. భవ న నిర్మాణ కార్మిక సంఘం నరుకూరు సెంటర్ మేస్త్రీలు ఆకుల రఘు, ఎస్.కె బాబు, రవి మాట్లాడారు.. నరుకూరు సెంటర్‌లోన్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయం నుండి నరుకూరు సెంటర్ వర కు ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహిం చారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాశిన పరుశు రామయ్య, ఏ. గోపి, శివ, పచ్చా చిన్నారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం మేస్త్రు లు నాసిన గోపాల్, హజరత్తయ్య, తాత వెంకటేశ్వర్లు, నాశిన చెన్నయ్య , అన్నం సుబ్బారావు, అన్నం నరస య్య, కష్ణ, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు జ యమ్మ, పోలమ్మ, తులసమ్మ ఉన్నారు.

ధ్యానంతో మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు చదువుతోపాటు పలు రంగాలను పరిచయం చేస్తుండటం ప్రశంసనీయమని కందుకూరు ధ్యానం మాస్టర్ టి.ఎస్.ఆర్ మూర్తి(రాము) పేర్కొన్నారు. సోమవారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో తొలి సంవత్సరం బి.టెక్ విద్యార్థులతో ధ్యానం తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనస్సును శుద్ధి చేసుకోవడమే ధ్యానమన్నారు. ధ్యానంతో మానసిక ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతలను పెంచేలా వివిధ రకాల కోర్సులను ప్రవేశపెట్టామన్నారు..ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ మాట్లాడుతూ యాజమాన్యం వినూత్న కోర్సులతో విద్యార్థులను అగ్రశ్రేణిగా ఉంచడం వల్లనే ప్లేస్మెంట్స్ లో, అడ్మిషన్లు అగ్రగామిగా ఉన్నాదన్నారు. బాయ్స్ హాస్టల్ ఇంచార్జ్ రజిని, ఫస్ట్ ఇయర్ ఓవరాల్ ఇన్ చార్జ్ జి.ప్రసాద్, కాలేజీ అకాడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎన్.మీరావాలి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ కార్యాలయములో సోమవరం నిర్వహించిన ప్రజా పిర్యాధుల, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 3 అర్జీ వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి కష్ణారెడ్డి తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా పిర్యాధుల కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనరు కె.వి కష్ణారెడ్డి పట్టణ ప్రజలను కొరారు. సమస్యలను 9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని తెలిపారు.

పొదుపు నిధులు స్వాహా

ప్రజాశక్తి-నెల్లూరు : బుచ్చిరెడ్డి పాళెం మండలం, రాయలసీమ కాలనీ సమీపంలోని పొలినాయుడు చెరువు ప్రాంతానికి చెందిన 11 మంది యానాదులు జనతా గ్రూపుకు సంబంధించిన నిధులు స్వాహా వ్యవహారంపై జిల్లా అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని యానాదుల సంక్షేమ సంఘం మహిళా విభాగం డిమాండ్ చేసింది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి హాజరైన మహిళా సంఘం నాయకులు ఈ మేరకు జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు.

పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతాలలో ప్రస్తుత వాతావరణ దష్ట్యా దోమల బెడద ఎక్కువగా ఉందని వాటిని అరికట్టేందుకు మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి .సురేష్ బాబు వినతి పత్రం అందజేశారు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్ ఉన్నారు.

ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెల్లూరు, కందుకూరు బాలసదనాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఔట్సోర్సింగ్, పార్ట్ టైం పద్ధతిపై పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న కుక్, హెల్పర్ కం నైట్ వాచ్మెన్, హౌస్ కీపర్, ఎడ్యుకేటర్, ఆర్ట్ క్రాఫ్ట్ కం మ్యూజిక్, పి టి ఇన్స్ట్రక్టర్ ఇన్స్ట్రక్టర్ కం యోగా టీచర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తులను ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లాలలో గణేష్ మండపాలలో తాత్కాలిక విద్యుత్ సరఫరాకు నిర్వాహకులు రిజిస్ట్రేషన్ చేసుకుని సింగల్ విండో విధానం ద్వారా అనుమతులు తీసుకోవాలని ఎస్ఈ వి.విజయన్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్లో గణేష్ మండపాల నిర్వాహకులు ఆయా డివిజన్లు,సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఈఈలు,డిఈఈ లు, ఏఈలను కలిసి కనీస చార్జీలు చెల్లించి అనుమతులను తీసుకుని విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు. తుఫాన్ సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి 20 బృందాలను ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కే. సంతోష్ రావు ఆదేశాలు సారం పంపించామన్నారు.

పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు


నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు జనసైనికులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్ పిలుపు నిచ్చారు. సోమవారం డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జ్న్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీకి నూనె మల్లికార్జున యాదవ్ లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు, ముఖ్య అతిథిగా కోటంరెడ్డి శ్రీధరెడ్డి పాల్గొన్నారు. సుందరామి రెడ్డి, లాయర్ శ్రీరామ్, గునుకుల కిషోర్, జమీర్, కష్ణ రెడ్డి,శేఖరెడ్డి,రవి, శ్యామ్, సుధామాధవ్, మార్కెట్ సురేష్,రమణ, రాము, కాకు మురళి, నక్క శివకష్ణ ఉన్నారు.

నెల్లూరు : భావితరాల బంగారు భవిత కోసం తన విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేసిన పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం స్ఫూర్తి తో మరణాంతరం తన అవవయ దానాన్ని అంగీకారం తెలుపు తున్నామని జనసేన నాయకులు గునుగుల కిషోర్ అన్నారు. నగరంలో సోమవారం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. జనసేన నాయకులు శ్యామ్ ఆధ్వర్యంలో జనసేన మద్దతు దారులతో ఆర్గాన్ డొనేషన్ ప్లెడ్జ్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని తోటపల్లి గ్రామంలో సోమ వారం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైద్యులు, జనసేన నాయకులు ధోనిపర్తి పరమటయ్య ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ర్భంగా జడ్పీ హైస్కూల్లో, పరమటమ్మ దేవస్థానం, పోలీ స్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్ లో మొక్కలు నాటారు. తోటపల్లిగూడూరు మండలంలోని పాఠశాలల్లో ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

కందుకూరు : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పోమవారం వేడుకలు నిర్వహించారు. కందుకూరు అన్న క్యాంటీన్ లో పేదల మధ్య భారీ కేక్ కట్ చేశారు.కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద ఉదయం 500 ,మందికి అల్పాహారం అందించారు. .ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు పట్టణంలోని ఉప్పుచెరువు ప్రాంతంలో జి ప్లస్ త్రీ గహ సముదాయంలో మొక్కలు నాటారు. కార్యక్రంలో జనసేన మండల అధ్యక్షుడు గోకరాజు మదన్, ఇతర నాయకులు పాల్గొన్నారు. మానసిక దివ్యాంగులకు జనసేన నాయకులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన నాయకుడు మేడ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

గుడ్లూరు : పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన కార్యకర్తలు గుడ్లూరు లోని బస్టాండ్ సెంటర్ ,మిట్టపాలెం గిరిజన సంఘంలో వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. మిఠాయిలు పంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన కార్యకర్తలు ఎస్ గిరి జానకి, రాజేష్, టిడిపి నాయకులు జనిగర్ల నాగరాజు ,సుబ్బారావు ,చితారి మల్లికార్జున ,ఎన్నమోరి సుధాకర్, పాల్గొన్నారు.


కందుకూరులో..


లింగసముద్రంలో మండలంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని లింగసముద్రం,పెద్దపవని, అంబేద్కర్ నగర్‌లో జనసేన ఆధ్వర్యంలో ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. సోమవారం లింగసముద్రంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు అంగులూరి నరసింహారావు ఆధ్వర్యంలో భారీ కేకును ఏర్పాటు చేసి కట్ చేశారు. అంబేద్కర్ నగర్లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జనసైనికులు కేక్ కట్ చేశారు. కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.అనంతరం పంచాయతీలోనే బలిజపాలెంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కార్యదర్శి కొణిదెల శ్రీనివాసులు,పార్టీ సీనియర్ నాయకులు కొట్టే వెంకటనారాయణ, పట్టణ అధ్యక్షులు బింకం నాగేంద్ర,యర్రజొన్న రమణయ్య పాల్గొన్నారు. .పెద్దపవనిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. జనసేన నాయకులు కొటుపల్లి దినేష్ బాబు,సామాను అఖిల్, అంగిశెట్టి,ప్రకాష్,హరీష్ పాల్గొన్నారు. . పెద్దపవని గ్రామ టిడిపి అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య , షైక్ రఫీ,కరీముల్లా పాల్గొన్నారు .

వైఎస్‌ఆర్‌కు ఘన నివాళి


తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


కీర్తిశేషులు మాజీ సిఎం డా క్టర్ వై.ఎస్. రాజశే ఖర్ రెడ్డి మహానేత అని వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకర య్య గౌడ్ పేర్కొన్నారు. సోమవారం తోటపలి ్లగూడూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ వర్ధంతి వేడు కలు జరిగాయి. శంకరయ్య గౌడ్ మాట్లాడారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, టంగుటూరు ప ద్మనాభ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శేషమ్మ, చిరంజీవి గౌడ్, మాజీ ఎంపిటిసి రాయపు శీనయ్య, తిరపతయ్య, ఎంబే టీ సంధ్యారాణి ఉన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని చిన్నమ్మపాలెం రాళ్లపాడు అంక భూపాలపురం పోలినేని చెరువు వలేటివారిపాలెం తదితర గ్రామాల్లో వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు ఆయా గ్రామాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వలేటి వారిపాలెం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల కార్యక్రమంలో మండల వైసిపి మండల అధ్యక్షులు పరిటాల వీరస్వామి మాట్లాడారు.

లింగసముద్రం : కీర్తిశేషులు మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని లింగసముద్రం,పెద్దపవనిలో ఘనంగా నిర్వహించారు. లింగసముద్రంలోని కోటయ్య సమాధి సెంటర్లో ఉన్న వైఎస్ విగ్రహానికి మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, మండల వైసిపి కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ పూలమాలవేసి నివాళులర్పించారు. పెద్దపవనిలో వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు మల్లెబోయిన వెంకటేశ్వర్లు, అప్పిశెట్టి నాగార్జున, కన్నే రాజారావు తదితరులు పూల మాలవేసి నివాళి అర్పించారు. లింగసముద్రంలోని వైసిపి కార్యాలయంలో భారీ అన్నదానం చేపట్టారు.

కందుకూరు పట్టణం లోని తహశీల్దార్ ఆఫీస్ దగ్గర ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ కందుకూరు పట్టణ అద్యక్షుడు ఎస్‌కె రఫీ,నాయుకులు ఉన్నారు.

గుడ్లూరు : మాజీ సిఎం రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు గుడ్లూరు బస్టాండు సెంటర్లో వైఎస్ఆర్ కార్యకర్తలు సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జడ్పిటిసి కెబాపిరెడ్డి వైఎస్ఆర్ పార్టీ మండల ఇన్చార్జి బిల్లా రమణయ్య సిహెచ్ సుధాకర్ రవి కన్వీనర్ కాపులురి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.


లింగసముద్రంలో మండలంలో..


నెల్లూరులో..

ఉలవపాడు : . ఉలవపాడు బస్టాండ్ సెంటరు లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి ఇన్‌ఛార్జి బుర్ర మధ ుసూదన్ యాదవ్ పూలమాలసి నివాళ అర్పించారు. పేదలకు అన్నదానం చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. కరేడులో. పంచాయతీ సెంటర్లో వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు. జాలిరెడ్డి, పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

నెల్లూరు : ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఉన్నవైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. నాయకులు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి అందించిన సేవలను వారు గుర్తు చేసుకు న్నారు. కార్పొరేటర్లు ఏలూరు మహేష్, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, గుంజి జయలక్ష్మి,నీలి రాఘవరావు, ఓబిలి రవిచంద్ర, కామాక్షి, రామకష్ణ, మస్తానమ్మ, వైసీపీ నాయకులు నేతాజీ సుబ్బా రెడ్డి,కొణిదల సుధీర్,మాజీ జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ ప్రసన్న,మాజీ ఏపిసిఐబి చైర్మన్ కొండూరు అనిల్ బాబు ఉన్నారు.


గుడ్లూరులో..


మాట్లాడుతున్న నాయకులు

విద్యార్థులకు ట్యూషన్ సెంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు
స్థానిక యుటిఎఫ్ భవనంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ట్యూషన్ సెంటర్‌ను ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాలి వెంగయ్య ప్రారంభించారు. పేద ప్రజల పిల్లలకు విజ్ఞానాన్ని అందించడంలో భాగంగా ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ శేషారెడ్డి ట్యూషన్ సెంటర్ ప్రారంభించడం సంతోషకరమని విద్యార్థులు విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇలాంటి ట్యూషన్ సెంటర్‌లు ఉపయోగ పడతాయన్నారు. ట్యూషన్ అధ్యాపకులుగా [illegible] విద్యార్థులకు బోధించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్, ఐద్వా మండల అధ్యక్షురాలు మాలి ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



డిఎస్‌పిని కలిసిన మహిళా నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నూతనంగా ఆత్మకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్‌ను రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. స్వీట్ బాక్స్ అందజేశారు. డిఎస్‌పిని కలిసిన వారిలో 9వ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, టిడిపి మహిళా నాయకులు వేల్లి సుమతి, సునీత తదితరులు ఉన్నారు.

డాక్టర్ సుబ్రహ్మణ్యం వర్ధంతి

ప్రజాశక్తి-కావలి : ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దివంగత డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం 15వ వర్ధంతి కార్యక్రమాన్ని కావలిలోని ఉదయగిరి రోడ్డులోని సుబ్రహ్మణ్యం విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కావలి డివిజన్ కన్వీనర్ టి.పోతురాజు ప్రసంగిస్తూ విద్య, వైద్యం రెండింటిని పేద ప్రజల ముంగిటికి తీసుకురావడానికి కృషి చేసిన మహనీయుడు సుబ్రహ్మణ్యం అని పేర్కొన్నారు. వారు లేనప్పటికీ వారు పేదవారి కోసం, బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం పాటుపడిన వారి గొప్ప గుణాలను ఆదర్శంగా తీసు కొని వారి ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్ర మంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులైన డాక్టర్ డి.వెంకట్రావు, మల్లికార్జున, కాంతారావు, పాపయ్య, తదితర మిత్రులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బూదవాడ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇరువురు కుటుంబాలను సోమవారం మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని బూదవాడకు చెందిన శనివారపు శ్రీనివాసులరెడ్డి, రాజుపాళెం వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దాంతో ఆ కుటుంబసభ్యులను మాజీ ఎంఎల్‌ఎ పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనవెంట వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, నాయకులు చెన్ను వెంకటేశ్వర్‌రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎస్ ఈశ్వర్ రెడ్డి, యస్కోక వెంకటయ్య, సన్నిబోయిన రామయ్య, కాకర్ల శ్రీనివాసులు, ఓంకారం, శివ, తదితరులున్నారు.

ప్రజల కోసం పనిచేసే సిఎం 'చంద్రబాబు'



ప్రజాశక్తి-కొండాపురం : ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కడే అని కొండాపురం మాజీ జెడ్‌పిటిసి ఉమమహేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని కోనేటి మహేష్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజలు ఎలాంటి కష్టాలు పడకూడదని 1వ తేదీ ఆదివారం కావడంతో 31వ తేదీ వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు అందేలా యంత్రాంగాన్ని పరుగులెక్కించారని తెలిపారు. గుంటూరు కృష్ణ పరిసర జిల్లాలలో భారీ వర్షాలు కారణంగా పంటలు ఇల్లు మునిగిపోయాయని వాటిని పునరుద్ధరించేందుకు ఆయన అక్కడే ఉండి యంత్రాంగాన్ని సక్రమంగా పనిచేసేలా చూస్తున్నారన్నారు. అంతేకాకుండా కేంద్రంతో మాట్లాడి కేంద్ర బలగాలను తెప్పించి ఇటువంటి ప్రాణన్ని జరగకుండా ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారన్నారు. గతంలో వైసిపి పాలనలో ఇలాంటి విపత్తులు వస్తే ముఖ్యమంత్రి రెండు రోజుల తర్వాత మూడు రోజుల తర్వాత హెలికాప్టర్‌లో వెళ్లి ఏరియా సర్వేలు చేసి ప్రజలకు ఎంతో మేలు చేశామని ప్రగల్భాలు పలికారు తప్ప నీటిలో తిరుగుతూ ప్రజలకు తానున్నానని హామీనిచ్చిన నాయకుడు చంద్రబాబునాయుడు అని ఆయన అన్నారు. ఎంత చేస్తున్న ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్న తప్ప ప్రజలకు అండగా ఇప్పటికీ నిలవడం లేదని ఆయన అన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పిన వాళ్ళకి ఇంకా జ్ఞానం కాలేదని ఎద్దేవా చేశారు. మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, రమణయ్య, మధు, ఒరుగంటి మార్కండేయులు, నాయకులున్నారు.

ఇసుక పాలసీని అమలు చేయాలి

ప్రజాశక్తి ఇందుకూరుపేట : ఇసుక రవాణాపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పాలసీ విధానాన్ని అమలు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని కొత్తూరు నాయకులు కైలాసం శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం భవన నిర్మాణ కార్మికులతో కలిసి ఆయన స్థానిక ఎంఆర్ఒకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక కొరతతో తమకు జీవనోపాధి కష్టతరమైందన్నారు. స్థానిక ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ విషయంపై దృష్టి సారించి ముఖ్యమంత్రితో చర్చించి, త్వరితగతిన నూతన ఇసుక విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, గాంధీ, గుమ్మడి పరంధామయ్య, వెంకటరమణయ్య, అతిపాటి శరత్, వాకాటి ప్రసాద్, ఖాదర్ బాషా, దొంతాల మహేష్, నెల్లూరు వెంకటశేషయ్య, తువ్వర రాంబాబు, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

చందాలు వసూలు చేస్తే ఉపేక్షించం..

ప్రజాశక్తి-కావలి : తన పేరు చెప్పి వినాయక చవితికి చందాలు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి విషయాలను తన దృష్టికి తీసుకురావాలని ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి కోరారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కావలి ప్రజల ఇబ్బందులు తొలగించేది తానేనని ఎంఎల్‌ఎ తెలిపారు. వినాయకచవితిని ఎంఎల్‌ఎ ఘనంగా చెయ్యమన్నారు.. ప్రతిష్టాత్మకంగా చెయ్యమన్నారు.. అంటూ ఎవరైనా ముందుకు చందాలకు వస్తే తనకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కావలి ప్రశాంతంగా ఉండాలి, విఘ్నాలు లేకుండా ఉండాలని కోరుకుంటాను తప్ప, ఏ ఒక్క చందాదారుడను తాను ప్రోత్సాహించనని తెలిపారు. ప్రజల కష్టాలు తీర్చడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. తనపేరు చెప్పి చందాలు దండే వారిని అరికట్టండని కావలి నియోజకవర్గ ప్రజలను కోరారు.

నాయకులను కలిసిన మాజీ ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-సంగం : ఆత్మకూరు వైసిపి మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సంగంలోని వైసిపి నాయకులను కలిసి మాట్లాడారు. నెల్లూరు నుండి బ్రాహ్మణ పల్లికి వెళుతూ సంగం జాతీయ రహదారిపై ఉన్న కెఎం కేఫ్ వద్ద ఆగి కాఫీ తాగుతూ నాయకులతో కాసేపు ముచ్చటించారు. వైసిపి మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి, నాయకులు కంటాబత్తిన రఘునాథ్ రెడ్డి, ముడి మల్లికార్జున రెడ్డి, బాలచంద్రారెడ్డి, మధన్ మోహన్ రెడ్డి, ఊటుకూరు జనార్దన్ రెడ్డి తదితరులున్నారు.

పేదల భూములకు 'ఉపాధి' కల్పించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి
పేదలకు ప్రభుత్వం విడతలలో ఇచ్చిన భూములకు ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పించాలని రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య తహశీల్దార్ సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జరిగిన గ్రామ సభలో కూడా పేదల భూముల్లో జరగవలసిన పనులపై ఎక్కడ చర్చలు జగలేదన్నారు. గత ప్రభుత్వంలో రీసర్వే చేపట్టిందని అక్రంలో రైతుల వద్ద ఉన్న పట్టాదారులకు ప్రభుత్వ భూమి అని నమోదయిందని దాంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఏదుకోటున్నారన్నారు. కొందరికే కాకుండా పంట పండించిన ప్రతి పంటలకు వ్యవసాయ అధికారులు ఈ క్రాఫ్ట్ నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు సర్టిఫికెట్లను అందించే క్రమంలో పొలం రైతులకు కౌలు సర్టిఫికెట్‌పై అవగాహన కల్పించి సంతకాలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వారికి కూడా ప్రభుత్వ రాయితీలు బ్యాంక్ లోన్లు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్, సీతారామపురం కార్యదర్శి కోడె రమణయ్య, వెంకటేశ్వర్లు, రైతులున్నారు.


తహశీల్దారు సుభద్రతో మాట్లాడుతున్న నాయకులు

గొప్ప ఆర్థిక సంస్థగా 'ఎల్ఐసి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఎల్ఐసి దేశంలోనే గొప్ప ఆర్థిక సంస్థగా ఎదిగిందని ఆత్మకూరు ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ మెహర్‌కుమార్ అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో 68వ జీవిత బీమా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిటెండెంట్ శేషారత్నం పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జీవిత బీమా అనేది పాలసీదారుల నమ్మకం అని ఎన్నో కుటుంబాలకు ఆర్థికంగా సాయపడుతుంద న్నారు. యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శ్యామ్ ప్రభాకర్ మాట్లాడుతూ పాలసీదారుల సేవలో ఎల్ఐసి ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఎల్ఐసి ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని తెలిపారు. యూనియన్ అధ్యక్షులు ఎస్.ప్రవీణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఎల్ఐసి అనేది ప్రతి ఒక్కరికీ అవసరమని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాయక్, ఎఒ సునీత, ఎఎఒ శ్రీనివాసులు, నాగరాజు, మహేశ్వర రెడ్డి, ఎఎఒలు టి.రమేష్, రమాదేవి, సీనయ్య, డిఒ మునీశ్వరయ్య, ఆఫీసు సిబ్బంది, ఏజెంట్ మిత్రులు, పాలసీదారులందరూ పాల్గొని విజయవంతం చేశారు.


వారోత్సవాలు నిర్వహిస్తున్న సిబ్బంది

వైఎస్ఆర్‌కు నివాళులు


మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా బ్రాహ్మణపల్లిలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. నందవరంలో వైసిపి నాయకులు ఒంటెద్దు కృష్ణారెడ్డి, మర్రిపాడు లోకన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీని వాసులు నాయుడు, రైతుసంఘం జాయింట్ సెక్రెటరీ గంగినేని రవీంద్రబాబు, మండల యువత అధ్యక్షుడు సంఘ నారాయణస్వామి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండారెడ్డి ఓబుల్ రెడ్డి, బుర్ర విష్ణువర్ధన్ రెడ్డి, రవి, చిరంజీవి, ఓబులేసు, నరసింహులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక వ్యక్తి మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎపి పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఇందుకూరుపేట మండలంలోని ఆరోమైల్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను నిర్మించి రైతులకు పుష్కలంగా నీరు అందించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి చెందుతుందన్నారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి పేద ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, మాజీ జెడ్‌పిటిసి బందిల వెంకటరమణయ్య, డేవిస్‌పేట నాయుకులు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి బజార్ సెంటర్లో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ వరకు ర్యాలీని సోమవారం నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికిపూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల రమణయ్య, పర్రి అంకులయ్యా, జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షురాలు మేకల సుజాత, సర్పంచ్ అనిత, నాయకులు మేకల శ్రీను, ఎకె సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, నవాజ్, నాయక్ రసూల్, దేవరకొండ వరుణ్, ఉదయ్ కుమార్, శేఖర్ యాదవ్, సాల్మన్ రాజ్, కిష్టయ్య, పాపయ్య, దయాకర్ రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు. జెపి గూడూరులో సర్పంచ్ బండ్ల సురేష్ గౌడ్, ముంగుమూరు ఉప సర్పంచ్ రాయి వినోద్‌యాదవ్, నాగుల వరం సీనియర్ నాయకులు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. వైసిపి నాయ కులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కామయ్య, పందిటి కామరాజు, మండలి కృష్ణారావు, జంపాని రాఘవులు, ఎం.పి.పి. ఆలూరి కొండమ్మ, సన్నిబోయిన ప్రసాద్, అక్కిలిగుంట మాల్యాద్రి, పాసం శేషగిరిరావు, కోమరి రాజు, మంద శ్రీనివాసులు, ఎం.రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని పలువురు వైసిపి నాయకులు కొనియాడారు. సోమవారం దివంగత మహానేత ఉమ్మడి ఎపి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పట్టణంలోని ఎంజిఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద ఉన్న మహానేత విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మాజీ సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, పడమేకల పెంచలయ్య, రాజశేఖర్, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కేత రవి, పద్మనాభ రెడ్డి, బాల చెన్నయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు వైసిపి మండల కన్వీనర్ గానుగు పేట ఓబుల్‌రెడ్డి, జెడ్‌పిటిసి మోడీ రామాంజనే యులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ట్యాంక్ బండ్ సమీపంగల వైఎస్ఆర్ విగ్రహానికి మండల నాయకులతో పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ అక్కి భాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్థాని సీనియర్ నాయకులు శ్రీనివాసులరెడ్డి, ఎంపిటిసి తిరుపతి, ఉప సర్పంచ్ ముత్తుజా హుసేన్, ఎపి ఎంఆర్ పిఎస్ ప్రసాద్, పెంచలయ్య, సలీం, ఉప్పుటూరి హరి, గురవయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా అల్లూరులోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులు నీలం సాయికుమార్, బీద రమేష్, అనంతరాజు బాలకృష్ణంరాజు, చెంతాటి కరుణాకర్, షేక్ ఉస్మాన్ షరీఫ్, పర్సినేటి రాజేష్, గోసల గోపాల్ రెడ్డి, పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు స్థానిక మైథిలీ సెంటర్ వద్ద, సాయిబాబా గడివద్ద ఏర్పాటు చేసిన ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి డిఎఎబి మాజీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, జెడ్‌పిటిసి కవగిరి శ్రీలత, మండల ఉపాధ్యక్షులు శివుని నరసింహులురెడ్డి, అనూప్ డి, గంగవరం సర్పంచు యెడెం లక్ష్మీకుమారి, ఎంపిటిసి, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని విడవలూరులో వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పూండ్ల అచ్యుత్ రెడ్డి, కోటంరెడ్డి నవీన్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం అని మండలం కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి కొనియాడారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన జలదంకి బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం పాలవల్లి ప్రసంగించారు. జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి మాట్లాడారు. వాక మహదేవరెడ్డి, సురే శేషారెడ్డి, ఒంగోలు రాఘవేంద్ర, గుమ్మడి రమేష్, వాకా శ్రీనివాసరెడ్డి, పులిమి మల్యాద్రి రెడ్డి, కోర్సుపాటి రామిరెడ్డి, నేలపాటి మహేంద్ర, మధుసూదన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


ఎస్ఐ లతీపున్నీసాకు అభినందనలు తెలియజేస్తున్న నాయకులు

ఎస్ఐకు అభినందనలు

ప్రజాశక్తి-జలదంకి
జలదంకి మండలం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌డి లతీపున్నీసాకు సోమవారం మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి తదితరులతో కలసి అభినందనలు తెలియజేశారు. గ్రామాల్లో కక్షిదారులు అవగాహన రాహిత్యం వల్ల గొడవలు పడి తమరి వద్దకు వస్తే సానుకూలమైన దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. పార్టీలకతీతంగా కక్షిదారులపై దయ చూపించాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీకి చెందినవారు వైసిపి అభిమానుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ గొడవలను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలను తమరు సానుకూలంగా వ్యవహరించి అందరికీ సమన్యాయం అందాల సహకరించాలని కోరారు. ఆయనవెంట మండల నాయకులు వాకా మహదేవరెడ్డి, కోర్సుపాటి రామిరెడ్డి, వాకా శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నేలపాటి మహేంద్ర, పులిమి మాల్యాద్రి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు
నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై డిసిపల్లి టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ శ్రీనివాసరావు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించి తీసుకోవాలని ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.


ఆటోడ్రైవర్ వద్ద వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ

పలుచోట్ల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు


కావలిలో..

ప్రజాశక్తి-కావలి : కావలి బ్రిడ్జి సెంటర్లో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం జనసైనికులు అంగరంగ వైభవంగా చేశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉదయం 9గంటల నుండి రక్తదాన కార్యక్రమంలో పాల్గొని సుమారు 200మంది రక్తం రెడ్‌క్రాస్ వారికి దానం చేశారు. అనంతరం కావలి శాసన సభ్యులు దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కేక్ కట్ చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య, గుత్తికొండ కిషోర్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయి విటల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కావలి అధ్యక్షులు అలా శ్రీనాథ్, పోట్లూరి శ్రీనివాసులు, సీనియర్ గుంటుపల్లి కృష్ణయ్య, సీనియర్ నాయకులు, తోకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వరరావు, గాదంశెట్టి రవికుమార్, గాదే నాగార్జున, తోట శరన్, ప్రవీణ్, జానీ, షమ్మీ, రమణ య్య, జిలాని, శ్రీనివాసులు సోమిశెట్టి భాస్కరరావు రాజా, వీర మహిళలు కందుల విజయలక్ష్మి, అల్లా భవాని, భవాని, సాజిద్, ఖలీల్, నాని, మురళి, తోట రాజేష్, పోకల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -వరికుంటపాడు : జనసేన మండల అధ్యక్షులు నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సాయిబాబ, వెంకటేశ్వర ఆలయాలలో పూజలు నిర్వహించారు. అనంతరం తిమ్మారెడ్డి పల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు పోల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల కేక్ కట్ చేశారు. ఆత్మకూరు నియోజకవర్గం ఉప ఇన్‌ఛార్జ్ డబ్బుకొట్టు నాగరాజు యాదవ్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు. స్వీట్ పంచిపెట్టారు. జనసేన మండల ఉపాధ్యక్షులు ఇరుపోతు ఉదయ్, మండల ప్రధాన కార్యదర్శి గంటా అంజి, తిరుమలశెట్టి ప్రసాద్ చిన్నా, జనసేన సీనియర్ నాయకులు రమేష్, వినీత్ యాదవ్, నాగేష్ యాదవ్, టిడిపి నాయకులు శాఖాపూర్ సురేష్, రాజు, శీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పడమటి ఖమ్మంపాడులో మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఉదయగిరి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్కూల్ పిల్లలకు స్వీట్లు పంచి పెట్టారు. పాల్గొన్న జనసేన నాయకులు తోట ప్రసాద్, జనసైనికులు, టిడిపి నాయకులు కత్తి పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని కొండాపురంలో టిడిపి కార్యాలయంలో జనసేన టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ మావల్లపల్లి ఓంకారం జనసేన నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఆయన పేరున పురహితులతో అర్చన చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి, జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. చాగంటి కృష్ణ, కుంకు రాజా, నాయకులు రమేష్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా ఆ పార్టీ నాయకులు సోమవారం నిర్వహించారు. మొదటిగా బస్టాండ్ సెంటర్లో రక్తదాన శిబిరంలో 25 మంది రక్తదాతలు పాల్గొని 25 యూనిట్ల రక్తందానం చేశారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి మెయిన్ బజార్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమా నులకు పంచిపెట్టారు. జనసేన జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించి ఆయన మాట్లాడారు. ముందుగా ఈ కార్యక్రమం జనసేన మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. జనసేన ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, నాగ్గిళ్ళ రవి, టిడిపి మండల కన్వీనర్ బయన్న, నాయకులు మహబూబ్ బాషా, శివకృష్ణ, గాజుల బాబు, షేక్ ఖాన్‌సా, గూడూరు వెంకటేశ్వర రావు, మట్ల రామయ్య, లక్ష్మయ్య, కాంతారావు, అర్షద్, పిచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం అల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో నిర్వహించారు. రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు బీద గిరిధర్ హాజరై రక్తదానం చేశారు. హాస్పిటల్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం పాతబస్టాండ్ సమీపంలోని వినాయకుడి గుడి సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదానం నిర్వహించారు. బండ శ్రీనివాసులు, అరగల రమణయ్య, ఉటు శ్రీకాంత్, బిట్రగుంట చైతన్య రెడ్డి, కార్తీక్ స్వామి, నాని, షేక్.నజీర్, వెస్ట్ గోగులపల్లి సర్పంచ్ ఆట తిరుమల, సిహెచ్ హాస్పిటల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : రక్తదానమంటే ప్రాణదానంతో సమానం అని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కోవూరులో జనసేన ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, దుగ్గిసెట్టి సుజయ్ బాబు, అల్తాఫ్, నక్కల శివ కృష్ణ, మున్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆయాలకు అందని జీతాలు..

ప్రజాశక్తి -వరికుంటపాడు
మండలంలో ఉన్న 58 పాఠశాలల్లో 59మంది ఆయాలు విధులు నిర్వర్తిస్తున్నారు. వారికి 5 నెలలుగా వేతనాలు అందడం లేదు. వారికి ఇచ్చే వేతనం తక్కువ అయినప్పటికీ పాఠశాలనే కనిపెట్టుకొని పని చేస్తున్నారు. పాఠశాలలో ఉదయం నుంచి గదులు, మరుగుదొడ్ల ప్రాంగణం అంత శుభ్రం చేస్తున్నారు. పని చేస్తే గానీ పూటగడవని వారు ఈ 5 నెలలగా ప్రభుత్వం వేతనాలు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం సరుకులు తీసుకొచ్చుకోనే పరిస్థితి కూడా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి పేరు సాహుద్దీన్‌ను వివరణ కోరగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.

పూట గడవాలంటే కష్టతరం
కందుల మరియమ్మ ,
విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ఐదు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము. కనీసం ఇంట్లో జరగడం కష్టంగా ఉంది. అధికారులు స్పందించి మాకు అందించాల్సిన వేతనాలు అందిస్తే మా కష్టాలు తీరతాయి.



వేతనం మీదనే మాకు ఆధారం...
రాచపూడి కవిత,
కృష్ణగాంధీపురం మండల ప్రాథమిక పాఠశాల
వేతనాలు వస్తేనే మాకు పూట గడుస్తుంది. దానిమీదనే ఆధారపడి పని చేస్తున్నాను. కుటుంబ యజమాని లేదు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిని చదివించేందుకు, నిత్యావసర సరుకులు తెచ్చేందుకు ఆ వేతనమే దిక్కు అయింది. ఆ వేతనం కూడా ఐదు నెలలుగా రాకపోవడంతో ఇంట్లో జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము.

నకిలీలకు ఎరుకుల సర్టిఫికెట్లు ఇవ్వొద్దు..

ప్రజాశక్తి-కావలి
కొందరు నకిలీలు తాము ఎరుకుల కులస్తులమని చెప్పు కుని, తహశీల్దార్‌ల దగ్గర ఎస్.టి. సర్టిఫికెట్లు తెచ్చు కుంటున్నారని, అలాంటి వారిని విచారించకుండా "ఎరుకుల" కులధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వొద్దని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎ.పి. ఎరుకుల (గిరిజన) సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి కల్లయ్య ఆర్‌డిఒను కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కల్లయ్య మాట్లాడుతూ తాము కాకుండా ఇతరులు (నకిలీలు) ఎరుకుల సర్టిఫికెట్లు సంపాదించి, ఎస్.టి. రిజర్వేషన్ ఫలాలు నిజమైన ఎరుకుల కులస్థులు అన్యాయమై పోతున్నారని తెలిపారు. తమవారు కాకుండా ఎరుకులకు కుల సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు కుల నిర్ధారణ కోసం అవసరమైతే తమను సంప్రదించాలని తెలిపారు. అందుచేత కులధ్రువీకరణ పత్రాలు ఇచ్చేటప్పుడు విచారించి, సర్టిఫికెట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.


ఆర్‌డిఒతో మాట్లాడుతున్న నాయకులు



'నేటి బాలలే రేపటి పౌరులు'

ప్రజాశక్తి -వరికుంటపాడు : నేటి బాలలే రేపటి పౌరులు అని మండలం లోని విరువూరుకు చెందిన టిడిపి యువ నాయకులు మట్ల వినోద్ యాదవ్ – నాగవేణి దంపతులు అన్నారు. తమ కుమార్తె తేజశ్రీ రెండవ జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం లార్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతిగృహంలో విద్యార్థులకు విద్యాసామగ్రి, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువుకుం టుంటే ప్రోత్సహించడం తమకు ఎంతో ఇష్టమన్నారు. నేటి చిన్నారులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలన్నదే లక్ష్యమన్నారు. వారిని లార్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత నూనె ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో మట్ల చిన్నతిరుపాలు, వెంకటసుబ్బమ్మ, చల్లకొలుసు వెంకట సుబ్బయ్య, నాగేశ్వమ్మ, నాగమణి, పఠాన్ మహ్మద్‌అసీఫ్, తదితరులు పాల్గొన్నారు.